## 2

*రూపాంతరపు జీవితం*
*విస్తారమైన దీవెనలు కలదైయుంది*

# విజేతలను అధిగమించినవారు

## (రోమా 8)

రోమా 8:35-39 జయించడాన్నీ విజయాన్నీ మాట్లాడుతుంది! మనమందరం వినగోరు సందేశమదే. జీవితబాధలు నకమకాల మనలను ఒత్తుతున్నాయి; మనం జయించలేమో అన్నట్టు కన్పిస్తున్నాయి. ఆత్మ సంబంధమైన కోణం నుండిసహితం, విజయం అసాధ్యమన్నట్టు కొన్ని సార్లు మొగ్గు చూపుతున్నాయి. మనం క్రైస్తవులమయ్యాం, నిజమే. మన గతంలో భయంకరమైన పాపాలు; ప్రస్తుతం, గొప్పశోధనలు; భవిషత్తును గూర్చి గొప్ప అనిశ్చయత నిలిచియుంది. మనం మన గతాన్ని ఎలా కాదంటాం? ప్రస్తుతపు శోధనలు ఉన్నప్పటికి మనం మన విశ్వాసాన్ని ఎలా చేపట్టతాం? రేపు రాబోయే సమస్యలలో నిలిచి ఎలా బ్రదుకగలం? మనం విజయం ఎలా పొందగలం?

మనకు వీలౌతుందని ఈ లేఖన భాగమంటుంది! శ్రమలు విపత్తులు లేకుండ కాపాడబడతామని ఈ లేఖనం చెప్పడం*లేదు*. ఇట్టి శ్రమలు ఎన్ని ఉన్నప్ప*టికి*, మనం జయించవచ్చు, మనం గెలువవచ్చు, మనం విజేతలమై యుండవచ్చునని యిది చెప్పుతోంది!

వాస్తవానికి, దీనికంటె మరి ఎక్కువగా యిది చెప్పుతోంది. "విజేతలకంటెను అధికులమైయుండవచ్చునని" అది అంటుంది! ఆది భాషలో *hupernikaw* నుండి ఈ పదం వచ్చింది. "జయించడానికి" *nikaw* అనే సాధారణమైన పదం. *Huper* అనే పదం ఆంగ్లంలో మన మెరిగిన "hyper," అనేది ముందు తగిలింపబడింది, దానికి అర్థం "పైన." గనుక "hyperactive child" అంటే "అధిక చురుకైన బిడ్డ" అని అర్థం. ఈ విధంగా, మనం జయించడం మాత్రమే కాదు; మనం అత్యధికంగా జయిస్తామని పౌలు అంటున్నాడు! "అత్యంత మహిమాయుక్తమైన విజయాన్ని" మనం పొందుతామని అతడన్నట్టున్నాడు.[1] ఇతర తర్జుమాలు యిలా అంటున్నాయి: "అత్యధికమైన విజయాన్ని మనం పొందుతాం" (Phillips); "అత్యధికమైన విజయం మనదే" (NEB); "అత్యధికంగా మనం జయిస్తాం" (NASB); "మనకు సంపూర్ణ విజయముంది" (TEV); "మహిమాయుక్తమైన మన విజయాన్ని నిలుపుకుంటాం" (Williams).

"అత్యధికమైన విజయమంటే" అర్థమేమో మనమందరం అర్థంచేసికోగలం కదా? అది బహు దూరపు పరుగుపందెంలో ఉన్నట్టు - అది 26 మైళ్ల పొడవు. మనం జయించాలి. ఏదో టేపునొద్ద మనం జయించడం కాదు; పదిమైళ్ళ తేడాతో గెలిచాం!

లేదా కాలిబంతి జట్టులో ఆడుతున్నామనుకుందాం – మనం గెలిచాం – 13కి 14 తేడా స్కోరుతో కాదు – మనం 99–0 తేడాతో గెలిచాం! వ్యాపారంలో గెలుపొందడానికి ప్రయాస పడుతున్నట్టు, మనం చేస్తాం, కాని బోటాబోటిలాకాదు. మనం చిన్నలాభం పొందలేదు; మిలియన్ డాలర్ల లాభం! క్రైస్తవులుగా మన జీవిత కష్టాలను అలా జయించుతాం. దేవుడు మనలను కేవలం "దాటించ నుద్దేశించలేదు," చిన్న తేడాతో గెలిపించనుద్దేశించలేదు. కాని, ఆయన మనకు "అత్యధికమైన విజయాన్ని" ప్రసాదించగోరాడు! మనం "అత్యధికమైన విజయం పొందుతాం"! క్రైస్తవులు "విజేతలకంటెను అధికులైయున్నారు"!

ఎలా? పరిస్థితులను జయించడానికి మనకు సాధ్యమయ్యేలా దేవునిచే దీవించబడిన మార్గాలను రోమా 8 మాట్లాడుతుంది. "విజేతలకంటెను అధికులం" అని మనం ఎందుకు చెప్పగలుగుదుమో గ్రహించడానికిగాను ఈ దీవెనలను మనం ఆలోచించుదాం.

## మనము శిక్షావిధి క్రింద లేము గనుక విజేతలకంటెను అధికులం (రోమా 8:1-8)

"కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు" అని పౌలు అంటున్నాడు (రోమా 8:1). మనం క్రైస్తవులం కాకమునుపు, మనం శిక్షావిధిక్రింద ఉన్నాం. మనం పాపం చేశాం, పాపం యొక్క శిక్ష మనమీద ప్రకటించబడింది: మరణం! (రోమా 6:23). చావడానికి శిక్షవిధింపబడ్డాం! అయితే "క్రీస్తు యేసునందు" ఆ తీర్పునుండి విడిపించబడ్డాం. మనం యేసునందు విశ్వాసముంచాం, మన పాపముల విషయమై మారుమనస్సు పొందాం, యేసు దేవుని కుమారుడని ఒప్పుకున్నాం, అప్పుడు క్రీస్తుయేసులోనికి బాప్తిస్మం పొందాం (రోమా 6:3, 4). అప్పుడు మనపాపములు క్షమించబడ్డాయి. మనము క్రొత్తగా జన్మించి దేవుని పిల్లలమయ్యాం. మరణదండన ఎత్తివేయబడింది! అపరాధము వేరొకరు అంతకుముందే చెల్లించినట్టు నేర్చుకున్నాం. "దోషులని తీర్చబడ్డారు" అని మనం విని మరణమునొందువారి వరుసలో కూర్చుండి యున్నాం, తీర్పు అమలు చేయబడు విధివశమైన దినం కొరకు వేచియున్నాం. అంతలో "మీరు విడిపింపబడ్డారు" అనే స్వాగతపు వార్త అందింది, మనపాపముల విషయమై మనమికమీదట శిక్షావిధిక్రింద ఉండం.

మనం పాపానికి తిరిగివెళ్ళడం అసాధ్యమని దాని అర్థం కాదు. మనం దేనినుండి తప్పించుకున్నామో ఆ శిక్షావిధిక్రిందికి తత్ఫలితంగా తిరిగివస్తాం కాని, నమ్మకమైన క్రైస్తవులుగా, మనం యిప్పుడు శిక్షావిధి క్రిందలేము!

## దేవుని ఆత్మ మనకున్నందున మనం విజేతలకంటెను అధికులం (రోమా 8:9-14)

క్రైస్తవులుగా, మనం పరిశుద్ధాత్మను, లేక దేవుని ఆత్మను, లేక క్రీస్తు ఆత్మను కలిగియున్నాం. మనము క్రైస్తవులమైనప్పుడు పరిశుద్ధాత్మ మనకు యివ్వబడ్డాడు

(అపొస్తలుల కార్యములు 2:38; 5:32). ఎందుకు? ఒక విషయమేమంటే, మనం రక్షింపబడ్డామని, మనము దేవుని పిల్లలమనే వాస్తవాలకు సాక్ష్యమివ్వడానికే ఆత్మ మనయందు నివసించుచున్నాడు, రెండవది, “శరీర క్రియలను చంపివేయడానికి ఆత్మ మనకు సామర్థ్యం కలిగిస్తాడు” (రోమా 8:13). పాపము పై జయజీవితం జీవించడానికి ఆత్మ మనకు సహాయం చేస్తాడు. మూడవదిగా, ఆత్మద్వారా మనం మృతులలోనుండి లేపబడతాం. చివరిగా, ఆత్మ మనలను నడిపిస్తాడు – చెప్పబడిన దానికి మించి – ఫీలింగ్ కలిగే మార్గంలో గాక, అద్భుత రీతిగా గాక, బయలుపరచబడిన వాక్యంద్వారా. [ఈ కార్యం జరుగుతుంది.]

మనం గ్రహించవలసిన ప్రాముఖ్యమైన పాయింటు ఏమంటే, పరిశుద్ధాత్మ పరలోకపు అతిథిగా మనయందు నివసించుతూ, క్రైస్తవ జీవితంలో మనకు సహాయ పడతాడు. “శిక్షావిధి క్రింద కాదు” – మరణదండన ఎత్తివేయబడింది – గతమంతా శుద్ధీకరించబడింది. ప్రస్తుతం మనం దేవునికొరకు బ్రదకడంలో సహాయపడడానికి యిప్పుడు పరిశుద్ధాత్మ మనలో నివసించుచున్నాడు. మనం “విజేతలమంటే” ఆశ్చర్య పడనవసరమేమియు లేదు!

## మనం దేవుని పిల్లలం గనుక విజేతలకంటెను అధికులం (రోమా 8:14-17)

దేవుని పిల్లలమని పిలువబడడం ఎంతటి మహత్తరమైన భాగ్యం! ప్రతి ఒక్కరు ప్రేమించిన ఒక వృద్ధ సువార్తికుడు నవ్వు ముఖంతోను, నిటారుగా నిలిచిన వెనుక భాగంతో సంతుష్టిచెంది సంతోషంగా ఉన్నట్టు కన్పిస్తూ ఏదీ తప్పులేదన్నట్టు వీధిలో అంగలువేసికొంటూ వెళ్ళతాడు. ఒకడు అతనితో యిలా అన్నాడు: “ఈ లోకమే నీది యన్నట్టు కన్పిస్తున్నావు.” [లోకానికి నీవు సొంతగాడివన్నట్టున్నావు] అందుకు ఆ వృద్ధ సువార్తికుడు వేసే అంగను ఆపకుండా, “నేను కాదు, మానాయన దీనికి సొంతగాడు!” అని అన్నాడు. నిజమే, మన తండ్రి ఈ భూలోకానికి సొంతగాడు! మనం ఎందుకు కలతచెందినట్టు లేక భీతిచెందుతున్నట్టుండాలి? ఈ లోకపు శోధనల [శ్రమల]ను కష్టాలను ఎదురుకాని అత్యధికమైన విజయాన్ని పొందవచ్చు ఎందుకంటె ఈ లోకానికి సృష్టికర్తయైన ఆయనకు మనము పిల్లమైయున్నాం!

## మనం దేవుని వారసులం గనుక విజేతలకంటెను అధికులమైయున్నాం (రోమా 8:15-17)

మనం దేవుని పిల్లలమైతే, వారసులంకూడా అయ్యుంటామనేది సహజం. కోటేశ్వరుని బిడ్డగాను వారసునిగాను ఉండడం గొప్ప కాదా? అలాటప్పుడు సమస్తానికి సొంతగాడైన తండ్రి బిడ్డగాను వారసునిగాను ఉండడం ఎంత యింకా ఎంత గొప్పయైయుంటుంది?

మనం “క్రీస్తుతోకూడ సహవారసులమనే” విషయాన్ని గమనించు. ఆయన

భూలోకానికి అవతరించేవరకు వాక్యమైయుండిన యేసు దేవునితో మొదటనుండి ఏ మహిమ అనుభవించారో ఊహించు. ఆయన భూలోకానికి వచ్చినప్పుడు దేవత్వానికి ఉండే అనేక ప్రత్యేకాధికారాలనుండి తన్నుతాను ఖాళీ చేసికొన్నాడు. తండ్రి కుడిపార్శ్వమున ఉండిన తన స్థానానికి ఆయన తిరిగివెళ్ళినప్పుడు తండ్రియొద్ద ఆయన పొందిన ఆహ్వానాన్ని ఊహించిచూడు. అప్పుడు ఆయన ఎంతటి మహిమ, ఘనత, అధికారము ఆధిపత్యాన్ని పొందియుంటారో! ఆలాటి ఆహ్వానాన్ని, ఆలాటి మహిమనే పొందుతామని ఈ లేఖన భాగం ఉపదేశిస్తుంది (ప్రకటన 3:20 కూడా చూడు). ఆయన స్వాస్థ్యములో మనము పాలుగలవారమైయుంటాం! అప్పుడు, నిజంగానే మనం "విజేతలకంటె నిశ్చయంగా అధికులమైయుంటాం."

## మనకు మహిమాయుక్తమైన నిరీక్షణ ఉన్నది గనుక విజేతల కంటెను అధికులమైయుంటాం (రోమా 8:18-25)

ఈ లేఖన భాగంలోగాని క్రొత్త నిబంధనలోని మరి ఏ లేఖన భాగములోనేగాని సమస్యలనుండి లేక హింసలనుండి. రోగమునుండి లేక మరణమునుండి క్రైస్తవులు స్వతంత్రులైన్నట్టు వాగ్దానం చేయబడలేదు. దీన్ని నేను తక్కువ నొక్కిచెప్పలేను.

క్రైస్తవుడు కూడా సమస్త కీడులకు గురియై బాధనొందినట్టయితే, ఎందుకు క్రైస్తవుడైయుండాలి? ఒక హేతువేమంటే: రోగము క్రైస్తవునికి నూతన భావము కలిగించవచ్చు – శాపంగా కాకుండ దీవెనగా దాన్ని వీక్షించవచ్చు. అది అసాధ్యంగా కన్పించినా, "నేనెంతగా భాదపడినా, ఎంత దీర్ఘంగా బాధపడినా, అక్కడ నాకొరకు శ్రేష్ఠమైన జీవితం వేచి యుందని తలంచవచ్చు." బాధ, వేదననుండి యిక్కడ నేను ఎన్నడే ఉపశమనం కనుగొనలేకపోయినా, నేను దాన్ని అక్కడ కనుగొంటాను – ఆ విడుదల అనేది శాశ్వతమయ్యింది. ఏ ఫిలాసఫీగాని, మతంగాని ఈలాటి ప్రతిపాదన చేయనేరదని క్రైస్తవుడు చెప్పవచ్చు.

## ఆత్మ మనకొరకు విజ్ఞాపనము చేస్తున్నాడు గనుక మనం విజేతలకంటెను అధికులమే (రోమా 8:26, 27)

పరిశుద్ధాత్మ మనకొరకు ఏమి చేస్తున్నాడు? "ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మతానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు" (రోమా 8:26). తాను బయలుపరచిన వాక్యం ద్వారా తప్ప పరిశుద్ధాత్మ మనకు మరేమియు చేయడని నమ్మేవారు ఉన్నారు. కాని బయలుపరచబడిన వాక్యం కాక కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేయగలదానిని గూర్చి ఈ లేఖనం చెప్తుతోంది. ఆయన దేవుని వాక్యమునకు *వ్యతిరేకముగా* విజ్ఞాపనము చేస్తున్నాడనక; దేవుని చిత్త *ప్రకారము* ఆయన విజ్ఞాపనము చేస్తునట్లు లేఖనం చెప్తుతుంది. పైగా, యిందులో చేర్చవలసిందేమంటే – ఏదో ప్రత్యేకమైన ఫీలింగ్ మనకు కలిగినందున ఆత్మ దీన్ని మనకొరకు చేస్తున్నాడని తెలిసికొనడం కాదు (రక్షణను మనం ఎలా ఎరుగుతామో అలాగు) ఆత్మచేత ప్రేరేపింపబడిన

వాక్యమైన బైబిలు చెప్పుతుంది గనుక యిది మనకు తెలుసు!

ఇంకను, ఆత్మ దాన్ని చేస్తున్నాడు! ఎలాగు? మరియు ఎందుకు? నా జీవితంలో మేలు కలగడానికి దేవుడు తన కరుణా హస్తంతో సమస్తం ఎలా సమకూర్చి జరిగిస్తాడన్నది నాకు ఎలా తెలియదో, యిది అలాగే. అయితే ఆత్మ దాన్ని జరిగిస్తాడు అని నాకు తెలుసు! దేవుడు ఆలకించి, విని మన ప్రార్థనలకు దృఢముగా జవాబును యిచ్చివేస్తాడు. క్రీస్తు మనకు మధ్యవర్తియైయున్నాడు, మన కేసును తండ్రితో వాదిస్తాడు. ఏదోయొక విధంగా మనకొరకు విజ్ఞాపనం పరిశుద్ధాత్మ చేస్తాడు. మన హృదయము యొక్క గాఢమైన కోర్కెలను, మాటలకు అందని ఆలోచనలను ఆయన మాటల్లో పెడతాడేమో. ఎలాగు? అది ఎలాగో నాకు నిశ్చయంగా తెలియదు. దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్మ అనేవారు ఈ ప్రార్థనలయందు అభిలాష కలిగి నా ప్రార్థనలకు బదులు ప్రసాదించ అక్కరగలవారిని మాత్రమే నాకు తెలుసు – అంతవరకు నాకు చాలు! నేను ప్రార్థించేటప్పుడు పరిశుద్ధాత్మ నీకు సహాయం చేస్తాడు గనుక నేను అత్యధికమైన విజయం పొందగలను.

## దేవుని కరుణాహస్తం నుండి మేలు పొందగలం గనుక విజేతల కంటెను అధికులం (రోమా 8:28)

బైబిల్లోని ప్రశస్తమైన వాగ్దానములలో ఒకటి రోమా 8:28లో కన్పిస్తుంది: "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము ప్రకారము పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము."

జరిగేదంతా మన మేలుకొరకేయని అది చెప్పడంలేదని గమనించు కాని, "సమస్తము మేలుకలుగుటకై" దేవుడు సమకూర్చి జరిగిస్తాడు అని చెప్పుతోంది. లేక "ప్రతీది మేలుకొరకు సమకూడి జరుగుతోంది" (KJV), లేక "సంభవించే ప్రతిదీ మేలుకలుగ నమూనాలోనికి సరిపోతుంది" (Phillips). మన జీవితంలో ఎలాగంటే అలా జరిగే సంభవాలు – మంచివి, చెడ్డవి – వాటిలోనుండి మేలు కలిగేలా దేవుడు సమకూర్చుతాడు. "మంచి" మేలు అని యిక్కడ చెప్పేది "రమ్యమైన," "ఆనందదాయకమైనదిగా" గ్రహించనవసరంలేదు, అది ఎట్టకేలకు, కేవలం తాత్కాలికంగా కాదు; దేవుని పనికి క్షేమమైనదిగాను, చివరికి మనకు మేలుకరంగాను ఉంటుంది.

పైగా, యింకో సంగతిని గుర్తించు, ఈ వాగ్దానం ప్రతి ఒక్కరికికాదు. అది క్రైస్తవులకు, ఎందుకంటె ఈ యుగంలో క్రైస్తవులు మాత్రమే "ఆయన సంకల్పం ప్రకారం పిలువబడినవారు," నీవు క్రైస్తవుడవు కాకుంటే ఈ వాగ్దానం నీకు అని చెప్పుకోలేవు. క్రైస్తవుడవు కమ్ము, అవకాశముంది.

## రక్షింపబడడానికి ముందుగా నిర్ణయింపబడ్డాం గనుక విజేతలకంటెను అధికులమే (రోమా 8:29, 30)

ఈ వచనాలనుండి మనం నేర్చుకోవలసిన ప్రాముఖ్యమైన విషయమేమంటే,

రక్షింపబడడానికి మనం ముందుగా నిర్ణయించబడినవారం! సరిగా అర్థం చేసికొన్నప్పుడు, భవిషత్ నిర్ణయమనేది బైబిలుసిద్ధాంతమై యుంది.

దీనికి అర్థం కాల్విన్ చెప్పిన భవిషత్ నిర్ణయం రైటని కాదు. నేను గ్రహించినంత మట్టుకు కాల్విన్ యొక్క భవిషత్ నిర్ణయ సిద్ధాంతం ఏమంటే – లోకారంభానికి ముందే రక్షింపబడేవారి జాబితాను దేవుడు తయారు చేశాడని, ఆ జాబితాలో ఉన్నవారిని మార్చలేరని – ఒక్క హేతువునుబట్టి ఈలాటి భావనను నిరాకరించాలి, ఎందుకంటె రక్షింపబడతామా లేదా అనేదానిలో మనకు స్వేచ్ఛాచిత్తమున్నట్టు బైబిలు బోధిస్తుంది. ఈలాటి స్వేచ్ఛాచిత్తాన్ని కాల్విన్ సిద్ధాంతం నిరాకరిస్తుంది.

ఏదికాకపోయినా, మనం రక్షింపబడడానికి ముందుగా నిర్ణయించబడినవారము! ఎలా? క్రీస్తు ద్వారా మనుష్యులను రక్షించడానికి దేవుడు ముందుగా నిర్ణయించాడని బైబిలు భవిషత్ నిర్ణయాన్ని సరిగా అర్థం చేసికొన్నట్టైతుంది. విశ్వాసము, విధేయతతో మనం క్రీస్తును స్వీకరించ తీర్మానించుకొన్నప్పుడు, దేవుడు ముందుగా నిర్ణయించినవారి మధ్యలో ఉంటాం. ఆ విధంగా రక్షింపబడడానికి ముందుగా నిర్ణయించినవారి మధ్యలో ఉంటాం. ఆ విధంగా రక్షింపబడడానికి ముందుగా నిర్ణయించబడిన వారమని చెప్పవచ్చు.

అయితే ఈ వచనాలు సిద్ధాంతపరమైన సత్యాన్ని బోధించడానికి ఉద్దేశింపబడ లేదు. అవి క్రైస్తవులకు ఆదరణ కలిగించడానికి ఉద్దేశింపబడ్డాయి. అవి దాన్ని ఎలా జరిగిస్తాయి? ఈ విధంగా: మన రక్షణ ఆకస్మిక సంభవంగా కలిగిందికాదని, అది ప్లాన్ ప్రకారమే జరిగిందని అవి మనకు అభయమిస్తాయి.

ఉదాహరణకు: గాల్ఫ్ ఆటగాడు తన మొదటి షాట్‌ను కుడివైపు రోలోనికి కొట్టాడు. అతడు తన రికవరీ షాట్‌ను కొట్టాడు. అది ఎడమవైపు రోలోనికి వెళ్లింది. అతని మూడవ షాట్ పచ్చికను చేరుకుంది గాని అది బంకర్ మీదగా వెళ్లింది. నాల్గవ షాట్‌ను అతడు కొట్టాడు బంకర్ దాటి పోయింది. అతడు బంతిని కప్‌లోనికి కొట్టాడు – అంతా సమమయ్యింది. ఈలాటి గాల్ఫ్ ఆటగాడిని కొన్నిసార్లు scrambler అంట ారు. ప్రతికూలమైన పరిస్థితినుండి అతడు తిరిగి వస్తాడు. అతడు వెళ్లుతూ దాన్ని ఎలా చేయాలో చిత్రికరించుకుంటాడు; కడకు అతడు తన ఉద్దేశాన్ని సాధిస్తాడు. అదే పదాన్ని మనం కాలిబంతి ఆటలోకూడా వాడతాం. చితికిపోయిన ఆటను క్వార్టర్ బ్యాక్ అన్ ప్లాన్డ్ డైరెక్షన్‌లో బంతి పరుగెత్తుతూగాని, పాసింగ్‌లోగాని తీసికొని వెళ్ళతాడు, అతన్ని మంచి "scrambler" అని అంటారు.

రోమా 8:29, 30లోని పాయింటు ఏమంటే, దేవుడు పట్టుకొని "scrambler" [పట్టుకొని ప్రాకెడివాడు] కాడు. ఆయన వెళ్లుతూ ఆటను రూపుదిద్దినవాడు కాడు [గాల్ఫర్. కాలిబంతివాడు చేసినట్లు] ఆయన తప్పుడు అడుగులువేసి వాటిని దిద్దుకునేవాడు కాడు. ఆయన లోకం కొరకు రక్షణ సంకల్పాన్ని ప్లాన్ చేశాడు, ఆయన ఉద్దేశించిన ప్రకారమే ఆయన తన [ప్లాను] సంకల్పాన్ని జరిగించుకున్నాడు! మనకున్న అభయమేమంటే, ఆ సంకల్పంలోని భాగంగా మనం రక్షింపబడ్డాం! దేవుని [అనాది] నిత్యసంకల్పంలోని భాగమైయుంది. రక్షింపబడడానికి మనం ముందుగా ఏర్పరచబడ్డాం

గనుక విజేతలకంటెను మనం అధికులమైయున్నాం.

## దేవుడు మనలను ప్రేమిస్తున్నందున విజేతలకంటెను అధికులమైయున్నాం (రోమా 8:31-39)

దేవుని ప్రేమ గొప్పది: ఆయన "తన సొంత కుమారుని దాచిపెట్టలేదు." దేవుని ప్రేమ శక్తివంతమైనది: "దేవుడు మన పక్షమున ఉండగా మనకు విరోధియెవడు?" (రోమా 8:31). దేవుని ప్రేమ మారనిది: "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?" అని పౌలు అడుగుతాడు (రోమా 8:35). మరియు అతని జవాబేమంటే: "ఎవరేలేరు?" దేవుని ప్రేమకును మనకును మధ్యలో ఏమిరాలేవో ఆ జాబితాను గుర్తించు. చేర్చబడడానికి నీవు మరి దేనినైనా ఆలోచింపగలవా? ఎవరైనా అలాటి పనిచేయప్రయత్నించ వచ్చునని పౌలు ఎదురుచూచాడు, "నేనేమైనా వదలితినేమో చూడు, ఈ మాటల్లో దాన్నిచేర్చగోరతానన్నట్టు అతడు ముగిస్తున్నాడు 'సృష్టింపబడిన మరి యింకేదైనను' " సృష్టిలో ఏదీలేదు, దేవుని ప్రేమకును మనకును మధ్యనిలచేది మరేదీ లేదు అని నేను చేర్చ యిష్టపడ్డాను.

అణు యుద్ధంలో దైవతత్వ శాస్త్రపు సంబంధాలను గూర్చి నీవెప్పుడైన ఆశ్చర్యపడ్డావా? అణు యుద్ధం జరిగిందనుకో, మత సంబంధమైన దృక్పథంనుండి మనమేమైనా చెప్పగలమా? బైబిలు దాన్ని ప్రస్తావిస్తుందా? అవును, అది ప్రస్తావిస్తుంది. "సృష్టింప బడిన మరి ఏదైనను" అనే ప్రయోగంలో అది చేర్చబడింది. అణు యుద్ధమేగాని, మరి యింకేవిధమైన విపత్తేగాని – వాటిని గూర్చి చెప్పేదేమంటె, అది సంభవించినా సరే, దేవుడు నిన్ను ప్రేమించడం మానివేశాడని దాని అర్థం కాదు. దేవుడు మనలను యింకను ప్రేమిస్తున్నాడు. సృష్టిలో ఉన్న ఏదియు దాన్ని మార్చలేదు.

## ముగింపు

ఈ వాస్తవం చేత నీవు యింప్రెస్ అయ్యావని నేను నిరీక్షిస్తూన్నా: ఈ దీవెనలన్నిటితో కూడ మనం "విజేతలకంటెను" అధికులమని మనలను గూర్చి మనం తెలిసికోవాలి. మనం విజేతలకంటెను అధికులమేగదా? మనం అత్యధికమైన విజయం పొందినవారమైయుంటాం!

ఆహ్వానానికి స్పందించవలసిన వారికి మనం ఏమి చెప్పాలి?

మొదటిగా, ఈ దీవెనలన్నీ నీకు లభ్యమౌతుండగా, అవిలేకుండ నీవు ఒక వారం, లేక మరొక దినం, మరియొక గంట అయినా ఎందుకుండాలి? క్రైస్తవులు ఎందుకు విజేతలకంటెను అధికులైవున్నారు అనేదానికిగల కారణాలే నీవు క్రైస్తవుడగుటకు లేక నీవు నమ్మకమైన క్రైస్తవుడవు కాకపోయినట్టయితే, క్రీస్తునొద్దకు తిరిగివచ్చుటకు అవే కారణాలైయున్నాయి.

రెండవది, దేవుని ప్రేమనుండి ఏదియూ నిన్ను వేరుచేయలేదని నేను చెప్పాను. అది కచ్చితంగా నిజం కాదు. దేవుని ప్రేమనుండి వేరుచేయగల రెండు విషయాలు ఆ

జాబితాలలో లేనట్టు నీవు గమనించావా? అందులో ఒకటి *పాపము.* దేవుని ప్రేమయొక్క ప్రయోజనకరమైన ఫలితాలనుండి పాపం వేరుచేస్తుంది. నీవు పాపం చేసినప్పుడు కూడా దేవుడు నిన్ను ప్రేమిస్తాడు, కాని పాపంలో జీవించడం నీవు కొనసాగించినంత కాలం ఆ ప్రేమనుండి నీవు మేలుపొందతావు. విడిచిపెట్టిన మరో విషయం: నీవే. పాపం చేయ నీవు కోరుకున్నట్టయితే, నీ సొంత స్వేచ్ఛాచిత్తాన్ని బట్టి దేవుని ప్రేమనుండి నిన్ను నీవు వేరుచేసికొంటావు. తన ప్రేమయందు దేవుడు ప్రసాదించే దీవెనలను నీవు పొందాలని ఆయన కోరుకుంటున్నాడు. క్రీస్తునందలి రక్షణను అంగీకరించడంవలన, నీవు ఆ దీవెనలను అంగీకరిస్తావా?

---

సూచన

[1]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament* revised by William F. Arndt and F. Wilbur Gingrich (Chicago, Ill.: The University of Chicago Press, 1957), p. 849.